దళారులను నమ్మి మోసపోవద్దు

బెల్లంపల్లి, జూలై 9 : బెల్లంపల్లిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో స్టాల్స్ కోసం విక్రయదారులు దళారులను నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌లో 108 స్టాల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విక్రయాలు చేసుకుంటున్న వారికి మాత్రమే స్టాల్స్ అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో అర్హులైన విక్రయదారులకు మాత్రమే కేటాయిస్తామని తెలిపారు.

ఆర్టీసీ కార్గోలో డెలివరీ కాని వస్తువులకు వేలం

మంచిర్యాలటౌన్, జూలై 9 : మంచిర్యాల ఆర్టీసీ కార్గోలో డెలివరీ కాని వస్తువులకు ఈ నెల 11, 12వ తేదీల్లో వేలం వేయనున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి మంచిర్యాల కార్గో సెంటర్‌కు వచ్చిన పార్శిళ్లను వినియోగదారులు తీసుకొనిపోని కారణంగా వాటిని వేలం వేయాలని డిపో కమిటీ నిర్ణయించిందని, ఈ మేరకు 11, 12వ తేదీల్లో నిర్వహించే వేలం పాటలకు ఆసక్తి కలిగిన వారు హాజరుకావాలని ఆయన కోరారు.

పోలేరమ్మ బోనాల వేడుక

సీసీసీ నస్పూర్, జూలై 9: సీసీసీ నస్పూర్‌లో మంగళవారం పోలేరమ్మ బోనాల వేడుకను రెల్లి కులస్తులు ఘనంగా నిర్వహించారు. రెల్లి కుల సంఘం అధ్యక్షుడు గూడుపు సింహాచలం ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో సీసీసీ ముక్కిడి పోచమ్మ గుడి సమీపంలోని పోలేరమ్మ ఆలయం వరకు శోభాయాత్రగా వెళ్లారు. అమ్మవారికి నైవేద్యాలు, బోనాలు, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి మేకపోతులు బలి ఇచ్చారు. కార్యక్రమంలో ముక్కిడి పోచమ్మ ఆలయ పూజారి సాతూరి రమేశ్, రెల్లి కులస్తులు పాల్గొన్నారు.

రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన

మందమర్రి రూరల్, జూలై 9 : వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయ సౌజన్యంతో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం మండలంలోని సంజ్రోన్ పల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర వాతావరణ పరిస్థితులకు అనువైన వరి వంగడాలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జగిత్యాల శాస్త్రవేత్త గోన్యా నాయక్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో రాజేశం, ఏఈవో తిరుపతి, సారంగపల్లి, శంకర్పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : ADILABAD
ARB. NO. 215 OF 2024
Between:
M/s. Shriram Chits India Private Limited
Branch:Mancherial ...Disputant
AND
Ramulu Birudu & 4 Others ...Opponents
OP.No.1 Ramulu Birudu S/o Mallaiah aged 58 years, Occ: Tyndal Emp. No.02091659, O/o: SCCL Mines, KK-5 Incline, Mandamarri Area. R/o. Q.No.596/d, 3rd Zone, Mandamarri, Mancherial Pin Code 504231.
OP.No.2 Srinivas Ambala S/o Rajam aged 52 years, Occ: General Mazdoor Emp.No.02381907, O/o: SCCL Mines, KK-5 Incline, Mandamarri Area. R/o. H.No.22-176/1, A-Zone, Ramakrishnapur, Mandamarri, Mancherial Pin Code 504231.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on **20.07.2024** for your appearance. On that day you have you appear in person at 10- 30 A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/- CHITS ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : ADILABAD
ARB/CF.No. 201 /2024.
Between:
M/s. Shriram Chits India Private Limited
Branch:Mancherial ...Disputant
AND
Vijay Narayandas Rathi & 4 Others ...Opponents
OP.No.1 Vijay Narayandas Rathi S/o Narayanadas Rathi aged 48 years, Business R/o. H.No.19-394/2, Sub Station Road, Ramnagar, Mancherial
OP.No.2 Balaram Dharavath S/o Jayaram aged 47 years, Occ: SGT Emp.No. 1324955, O/o: MPUPS, Ankonda, Kagaznagar, KB Asifabad Dist. R/o. H.No.1-47, Salugupalli, Chinthakunta, Bejjur, KB Asifabad Dist..
OP.No.3 Srinivas Maloth S/o. Shyam Rao aged 52 years, Occ: SGT, Emp.No.1343762, O/o: MPPS, Navegaon, Sirpur-T, KB Asifabad Dist. R/o.H.No. 1-76, Chinthakunta, Sirpur-T, KB Asifabad Dist.
OP.No.4 Shankar Kumram S/o Lingaiah Aged 50 years, Occ: SGT, Emp.No. 1313253, O/o: TWPS, Dubbaguda, KB Asifabad Dist. R/o. H.No. 7-31. Koyapalle, Gudem, Chinthalamunnepally, KB Asifabad Dist
OP.No.5 Nagesh Olikila S/o Posham Aged 42 years, Occ: SGT, Emp.No. 0263391, O/o: MPUPS, Dabba, Kagaznagar, KB Asifabad Dist. R/o. H.No. 5-18, Ankonda, mosam, Kagaznagar, KB Asifabad Dist
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on **20.07.2024** for your appearance. On that day you have you appear in person at 10- 30 A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/- CHITS ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : ADILABAD
ARB/CF.No. 203 /2024.
Between:
M/s. Shriram Chits India Private Limited
Branch:Mancherial ...Disputant
AND
Srikanth Seru & 3 Others ...Opponents
OP.No.3 Jakir Hussaian Mohammad S/o Ahamed Hussian Aged 48 years,Occ: SA Emp.Code: 1332502, 0/o: ZPHS, Devulawada(K), Kotapalli Mandal, Mancherial. R/o: H.No.1-24/21, Maruthi Nagar, Mancherial District.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on 20.07.2024 for your appearance. On that day you have you appear in person at 10- 30 A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/- CHITS ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : ADILABAD
ARB/CF.No. 208 /2024.
Between:
M/s. Shriram Chits India Private Limited
Branch:Mancherial ...Disputant
AND
Mahaboob Pasha Md & 3 Others ...Opponents
OP.No.3 Bhadraiah B S/o Laxmaiah Aged 49 years, Occ: Asst.Sub-Inspector- 04 Emp.Code: 1995054762, O/o: TSSP, 5th (IR) BN Mulugu R/o: Q.No. 147, Block No. 19, Gudipeta Camp, Hajipur Mandal, Mancherial District.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on **20.07.2024** for your appearance. On that day you have you appear in person at 10- 30 A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/- CHITS ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

జైపూర్ : ఇందారంలో మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తాండూర్: రాజీవ్‌నగర్‌లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

భీమారం, జూలై 9: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీవో రాథోడ్ రాధ సూచించారు. భీమారం మండలం పోలంపల్లి, మద్దికల్, గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీపతి బాపు, ఏపీవో జీనత్, పంచాయతీ కార్యదర్శి, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

జైపూర్, జూలై 9 : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో వెంకటేశ్వర్లు, నాయకులు ఎండీ ఫయాజ్, గడ్డం ప్రసాద్, సుంకరి శ్రీనివాస్, రమేశ్, పంచాయతీ కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

తాండూర్, జూలై 9 : రాజీవ్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ వీవీ ఆర్‌కేడీ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ రమేశ్, కార్యదర్శి కల్పన, ఈజీఎస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 9 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్‌లో వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నరేశ్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

భీమారం: మద్దికల్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రాథోడ్ రాధ

చింతలమానేపల్లి: మొక్కలు నాటుతున్న ఎస్ఐ నరేశ్, పోలీస్ సిబ్బంది

కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

మంచిర్యాల అర్బన్ జూలై 9 : పోలీసులపై ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని, విచారణలోని కేసులు త్వరితగతిన పరిష్కరించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంగళవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీసు అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సమగ్ర విచారణతో ప్రతి నిందితుడికి శిక్ష పడేలా పోలీసు అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. పోక్స్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, మహిళలకు సంబంధించిన కేసుల దర్యాప్తుపై ఆరా తీశారు. బ్లూకోల్ట్, పెట్రోలింగ్ సిబ్బంది ప్రజల మధ్య ఉండాలన్నారు. గంజాయి సరఫరా, నిల్వ, అమ్మకం, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి కట్టడి చేయాలన్నారు. ప్రతి వారంలో ఒకసారి కోర్టు సిబ్బందితో అధికారులు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

ఇస్రో ఎన్ఆర్ఎస్‌సీను సందర్శన

ఇస్రో కార్యాలయం వద్ద విద్యార్థులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 9: ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా ప్రోత్సాహంతో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోటలో గల ఇస్రో ఎన్ఆర్ఎస్‌సీ సందర్శించారు. ఇస్రో కార్యక్రమాలు, రిమోట్ సెన్సింగ్, భవిష్యత్ ప్రాజెక్టుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్శన విద్యార్థులను స్పేస్, టెక్నాలజీకల్ విద్యను నేర్చుకోవడనికి ఆసక్తి పెంచుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

శ్మశాన వాటిక స్థలానికి రక్షణ కల్పించాలి

మందమర్రి, జూలై 9 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని యాపల్ ఏరియా కేకేఓసీ సమీపంలో గల శ్మశాన వాటిక స్థలానికి రక్షణ కల్పించాలని ఆ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు, ప్రజలు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పవన్‌రావు కొంతమందితో కలిసి ఈ స్థలం తమదేనని జీసీబీలు, ట్రాక్టర్లతో స్థలాన్ని చదును చేసి గోరీలను తొలగిస్తున్నారు. స్థలాన్ని తన అదీనంలోనికి తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఇదేమిటని ప్రశ్నిస్తే తమ స్థలాన్ని సింగరేణికి 99 సంవత్సరాలు లీజుకు ఇచ్చామని గడువు ముగియడంతో అ స్థలం తమకే చెందుతుందని అంటున్నాడని వారు పేర్కొన్నారు. శ్మశాన వాటికను తొలగిస్తే యాపల్ ప్రాంత వాసులమైన తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగు చర్యలు తీసుకొని శ్మశాన వాటికకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వెంకటేశ్, కొంగల తిరుపతి రెడ్డి, వనం నర్సయ్య, భాస్కర్, రాచర్ల రవి, గణేశ్, రామకృష్ణ, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

చింతలమానేపల్లి, జూలై 9: వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యురాలు సునీత అన్నారు. మంగళవారం బాలాజీ అనుకోడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రవీంద్రనగర్, బాబాపూర్, గంగాపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 50 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. రక్త నమూనాలు సేకరించి గ్రామస్తులకు మందులు అందజేశారు. నలుగురికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఇందిరాగాంధీ, వైద్య సిబ్బంది స్వప్న, రోస్య, ఏఎన్ఎంలు రజిత, లక్ష్మి పాల్గొన్నారు.

ఏజీపీకి సన్మానం

ఏజీపీ సత్యంను సన్మానిస్తున్న జడ్జి, న్యాయవాదులు

లక్షెట్టిపేట, జూలై 9 : లక్షెట్టిపేట న్యాయస్థానంలో ఏజీపీగా నియామకమైన వేల్పుల సత్యంను మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సల్లూరి సంపత్ హాజరై సత్యంను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, సెక్రటరీ నేరేళ్ల రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, మాజీ ఏజీపీ పద్మ, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, కేతిరెడ్డి భూంరెడ్డి, శ్రీధర్, గోవిందరావు, న్యాయవాదులు సుమన్‌చక్రవర్తి, ప్రదీప్‌కుమార్, రవికుమార్, తాజుద్దీన్, సజని, శివశంకర్, పాల్సన్, గణేశ్, వినిత పాల్గొన్నారు.

రైతునేస్తంను సద్వినియోగం చేసుకోవాలి

కోటపల్లి, జూలై 9 : రైతులకు సాగు విషయంలో సలహాలు, సూచనలు అందించేందుకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తంను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ కోరారు. కోటపల్లి రైతువేదికలో మంగళవారం నిర్వహించే దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా రైతులకు వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయం మొలకువలను అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు రాజ్‌కుమార్, వైష్ణవి, రైతులు పాల్గొన్నారు.

వంట సరుకులు చోరీ

దహెగాం,జూలై 9 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన మధ్యాహ్న భోజన వంట సామగ్రి చోరీకి గురయ్యాయి. సదరు మధ్యాహ్న భోజన కార్మికులు ముత్యం పద్మ, కాసారపు వెంకటమ్మ, గురుజాల లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం..రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి వంటగది తలుపులను పగుల గొట్టి గదిలో ఉంచిన కోడిగుడ్లు, నూనె ప్యాకెట్లు, బియ్యం, ఇతర సామగ్రిని తీసుకుపోవడంతో పాటు వంట గది వెనుకాల కోడి గుడ్లను వండుకొని తిన్నారు. వంటగది శిథిలావస్థలో ఉండడంతో తలుపులను పగులగొట్టి చోరీ చేసినట్లు పేర్కొన్నారు. అసలే బిల్లులు రాక అప్పులు చేసి సామాన్లు కొనుకస్తుంటే వాటిని దొంగలు ఎత్తుకెళ్లడంతో మేము మరింత ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కార్మికులు తెలిపారు.

‘ఎమ్మెల్యే వినోద్ పీఏ ప్రసాద్‌తో ప్రాణహాని ఉంది’

నిరసన తెలుపుతున్న న్యాయవాది మమత

బెల్లంపల్లి, జూలై 9 : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏ గడ్డం ప్రసాద్‌తో తనకు ప్రాణ హాని ఉందని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన న్యాయవాది, నాలుగు నెలల గర్భిణి గడవీణ మమత మంగళవారం రాష్ట్ర హైకోర్టు ఎదుట తన మూడేళ్ల చిన్నారితో నిరసన వ్యక్తం చేయడం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. మమత తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీకి చెందిన చిప్పరి విక్టోరియా భర్త ఉండగానే ఒంటరి మహిళా పింఛన్ పొందుతున్నదని కలెక్టర్‌కు మమత ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయమై ఆర్పీల సమక్షంలో మాట్లాడుదామని సోమవారం పిలిపించి తమపై విక్టోరియా కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారని ఆరోపించింది. ఈ విషయమై ఆమె బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏ గడ్డం ప్రసాద్ తనపై ఒత్తిడి తీసుకువచ్చి కేసు ఉపసహరించుకునేలా చేస్తున్నారని తెలిపారు. తనను బెల్లంపల్లిలో తిరగనివ్వనని, చంపేస్తానని ఫోన్‌లో బెదిరిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. దీంతో తాను హైకోర్టుకు వచ్చి నిరసన తెలిపినట్లు తెలిపారు. ఈ విషయమై టూ టౌన్ ఎస్ఐ రమేశ్‌ను వివరణ కోరగా ఇరువర్గాల వారు పరస్పరం దాడులు చేసుకున్నట్లు ఫిర్యాదు చేశారని తెలిపారు.

కన్నెపల్లిలో కార్డెన్ సెర్చ్

కన్నెపల్లి, జూలై 9 : కన్నెపల్లి మండలం మెట్‌పల్లి గ్రామంలో తాండూర్ సీఐ కుమార స్వామి, ఎస్ఐ గంగారాం ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 35 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం సీఐ కుమారస్వామి, ఎస్ఐ గంగారాం గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి, సైబర్ క్రైం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎటువంటి సమస్య ఉన్న వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

కాసిపేట, జూలై 9 : విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న నిర్వహించే చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కొమ్ముల రజిత పిలుపునిచ్చారు. మంగళవారం కాసిపేట మండలం దేవాపూర్‌లో సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్‌లో స్కాలర్ షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.8 వేల కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంజేపీ, సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు సంజీవ్ మహేశ్, హర్షిత పాల్గొన్నారు.

జిల్లాల్లో 44.5 వర్షపాతం నమోదు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 9 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెండు రోజులుగా మోస్తరుగా వర్షం కురుస్తోంది. జిల్లాలో మంగళవారం 44.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా ఆసిఫాబాద్ 90.2, జైనూర్ 39.2, లింగాపుర్ 91.2, తిర్యాణి 41.6, రెబ్బెన 66.0, కెరమెరి 76.6, వాంకిడి 40.4, కాగజ్ నగర్ 41.0, సిర్పూర్(టీ) 59.4, కౌటాల 3.4, చింతలమానేపల్లి 7.6, బెజ్జూర్ 7.4, పెంచికల్‌పేట 4.6, దహెగాం 4.4, సిర్పూర్(యూ) 47.4 వర్షపాతం నమోదైంది.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని లేగదూడ మృతి

చింతలమానేపల్లి, జూలై 9 : మండలంలోని కర్జెల్లి గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీ కొని లేగదూడ మృతి చెందింది. లేగదూడ మృతికి కారణమైన వాహనాన్ని గుర్తించి యజమాని కుబిడే ఎర్రయ్యకు తగిన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

రెబ్బెన, జూలై 9 : రెబ్బెనలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీరాజ్ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, దుర్గం సోమయ్య, దేవాజీ, మోడెం సుదర్శన్‌గౌడ్, చెన్న సోమశేఖర్, గంటుమేర, ఇమ్రోజ్, మోడెం చిరంజీ విగౌడ్, గోగర్ల రాజేశ్, దుర్గం రవీందర్, గాజుల రవీందర్, కేసరి కిషన్‌గౌడ్, పూదరి హరీశ్, గగులోత్ రవినాయక్, మద్దెల సురేందర్ రాజు, తిరుపతి, మహేశ్, అజయ్‌జైస్వాల్, సుబ్బారావు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

మంచిర్యాల అర్బన్, జూలై 9: మంచిర్యాలలోని స్వాగత్ ఫ్రైడ్ రెస్టారెంట్‌లో మంగళవారం రాత్రి పేకాడుతన్న 9 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వారి నుంచి రూ.1.78 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ప్రముఖులు, రాజకీయ నాయకులు ఉన్నట్లు సమాచారం.

పంచాయతీ వర్కర్లకు రెయిన్ కోట్లు పంపిణీ

జన్నారం, జూలై 9 : మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వర్కర్లకు వానకాలంలో పని సమయంలో వర్షానికి తడవకుండా ఉండేందుకు రెయిన్ కోట్లను పంచాయతీ కార్యదర్శి రాహుల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

సీసీసీ నస్పూర్, జూలై 9: తమకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో నస్పూర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కమిషనర్ చిట్యాల సతీశ్ కార్మికుల వద్దకు చేరుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి నుంచి మున్సిపాలిటీకి బకాయిలు రావాల్సి ఉందని, అవి వచ్చిన వెంటనే పెండింగ్ వేతనాలు అందజేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో మోస్తరు వర్షం

పిడుగు పడి కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

చెన్నూర్, జూలై 9: చెన్నూర్‌లో మంగళవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. బేతాలవాడలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు పడడంతో కాలిపోయింది. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టారు. అలాగే అదే వాడలోని లింగయ్య ఇంటి వద్ద ఉన్న చింతచెట్టుపై పిడుగు పడింది. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.

ప్రజాప్రతినిధులకు సన్మానం


జన్నారం: మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న నాయకులు

జన్నారం, జూలై 9 : మండలంలోని కవ్వాల్ గ్రామంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, మాజీ ఎంపీటీసీలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ముజాఫర్ అలీఖాన్, మచ్చ శంకరయ్య, మధుసూదన్‌రావు, కరణాకర్, అఖిల పక్ష నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

కాసిపేట, జూలై 9 : కాసిపేట మండలం పెద్దనపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, పెద్దనపల్లి మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్దనపల్లి గ్రామ అధ్యక్షుడు వెల్ది శ్రావణ్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ వంశీ, సీనియర్ నాయకులు చింతల భీమయ్య, లచ్చన్న, కనకయ్య, బీరయ్య, ఉమ్మడి తిరుమల చారి, సాంబయ్య, నవీన్, గొట్టం మధునయ్య, కనకరాజు, మహిళలు బచ్చల మనోహర, గుర్రం వజ్ర, తిరుమల, దుర్గమ్మ, యువకులు సందీప్, వినయ్, హరీశ్, కార్తీక్ పాల్గొన్నారు.

కాసిపేట : మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

కోణంపేటలో గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఈఎంవో

నెన్నెల, జూలై 9 : గ్రామాల్లో వైద్య సేవలు అందించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా మాస్ మీడియా వైద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. కోణంపేట గ్రామంలో సబ్‌సెంటర్‌కు గ్